సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సగభాగం వాటా సాధించాలి

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హిందీ అనువాదంపై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించిన కాకతీయ డిగ్రీ కళాశాల..

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 73 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 11 మార్చి 2026

ఇంధన ధరలు దిగి వస్తాయి

త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది

ట్రంప్ సంచలన ప్రకటన

మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

● హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు ● వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు మిగతా2లో...

రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మిగతా2లో...

ఇండిగో సీఈవో రాజీనామా..

ఎండీకి అదనపు బాధ్యతలు అప్పగింత..!

న్యూఢిల్లీ,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ రాజీనామా చేశారు. నిరుడు డిసెంబర్‌లో ఇండిగో చరిత్రలోనే తీవ్రమైన సంక్షోభం సమయంలో విమర్శల పాలైన ఆయన మిగతా2లో...

దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం - కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష

న్యూఢిల్లీ,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ మిగతా2లో...

మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

- ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం :కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారీకేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం

ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫొటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫొటోలను మీరూ చూడవచ్చు..

బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి
- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగించలేదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

కోల్‌కతా,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా మిగతా2లో...

12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ

● ప్రజాపాలనపై ప్రతినిధులకు అవగాహన ● జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలి కాన్ఫరెన్స్

హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై నేడు జిల్లా మిగతా2లో...

దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు

జల్ జీవన్ మిషన్ పాడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల

అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు

రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు

రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి

రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ ద మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు

కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతా2లో...

పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు ● త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం ● అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ● యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు ● వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు ● మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

హైదరాబాద్,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష మిగతా2లో...

దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్‌పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి,

దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-ధాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యా న్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-ధాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యా న్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది. డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఇంధన ధరలు దిగి వస్తాయి

వాషింగ్టన్,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్దానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

ఇండిగో సీఈవో రాజీనామా..

(మొదటి పేజీ తరువాయి)

ఎట్టకేలకు సీఈఓ బాధ్యతల నుంచి మంగళవారం వైదొలిగారు. పీటర్ తప్పుకున్నందున తదుపరి సీఈవో ఎవరు? అనే ప్రశ్న ఎదురవ్వకుండా చూసుకుంది యాజమాన్యం.ఇండిగో సంక్షోభం సమయంలో తీవ్ర విమర్శల పాలైన సీఈవో పీటర్ అల్బెర్స్ మూడు నెలల తర్వాత రాజీనామా చేశారు. ఇప్పటికిప్పుడు కొత్తవారిని నియమించకుండా.. తాత్కాలిక సీఈవోగా రాహుల్ భాటియా కొనసాగుతారని ఇండిగో తెలిపింది. ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న భాటియా కొన్ని రోజులు తమ కంపెనీ వ్యవహారాలను చూసుకుంటారని సంస్థ పేర్కొంది. **2,507 విమానాలను రద్దు** నిరుడు డిసెంబర్ ప్రారంభంలో ఇండిగో సంస్థ తీవ్రమైన సంక్షోభాన్ని చవిచూసింది. విమాన విధుల సమయ పరిమితి(ఎఫ్‌డీటీఎల్) ఆచరణలో సంస్థ సన్నద్ధతలోపంతోనే సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకూ.. మూడు రోజుల వ్యవధిలోనే 2,507 విమానాలను రద్దు చేశారు. ఫలితంగా పలు విమానాశ్రయాల్లో 3 లక్షలకు మందికిపైగా ప్రయాణికులు పడిగాపులు కాస్తూ తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఇండిగో సంక్షోభంపై కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. సీఈఓగా పీటర్ ఎల్బెర్స్ విఫలమయ్యారని మీడియా కథనాలు ఆయనపై దుమ్మెత్తిపోశాయి. దాంతో.. ఆయన వీడియో మెసేజ్‌తో ప్రయాణికులకు క్షమాపణలు తెలిపారు.

బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు.

రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగా నైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎ÷-లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామా పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు÷ళ్లె క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు.

కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నందు తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి....

హనుమకొండ : మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ ప్రొ :గుర్రపు శ్రీనివాస్ గారు సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళ అభ్యున్నతికి సావిత్రి బాయి పూలే చేసిన కృషిని కొనియాడారు. పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

స్త్రీలకు బడుగు బలహీన వర్గాలకు విద్య అందినప్పుడే వారి యొక్క జీవితాల్లో మార్పు వస్తుందని బలంగా విశ్వసించి వారికోసం అనేక పాఠశాలలను నెలకొల్పి భారత సమాజంలో చైతన్యం తీసుకుని వచ్చిన పూలే దంపతుల సేవలు అనిర్వచనీయమైనవని ప్రిన్సిపల్ కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ ప్రొఫెసర్ కోమల గారు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.రజినీలత, ప్రొఫెసర్ణ. రాజశేఖర్, IQAC కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శ్రీనాథ్ ,డాక్టర్ జే .చిన్న, డాక్టర్ డి వెంకన్న డాక్టర్ డి సమ్మయ్య కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శివనాద శ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం వెంకన్న, ప్రొఫెసర్ రవీందర్, ప్రొఫెసర్ శ్రీదేవి , ప్రొఫెసర్ సమత, డాక్టర్ విజయలక్ష్మి ప్రొఫెసర్ ప్రొఫెసర్ గౌరీ,N.R.CH. శ్రీకాంత్ ,డాక్టర్ పల్లవి,డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ భూక్య శ్రీనివాస్, డాక్టర్ ప్రసూన, డాక్టర్ శ్రవణకుమారి, సాగర్ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పూలే దంపతుల సేవలను మననం చేసుకుంటూ నివాళులు అర్పించారు.

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సగభాగం వాటా సాధించాలి

వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్

సావిత్రిబాయి పూలే కు వరంగల్ బార్ ఘన నివాళులు

హనుమకొండ : మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): రెండు వందల ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి విద్య నేర్పడంతో పాటు, సామాజిక రుగ్మతలను రూపుమాపి అవనిలో సగమైన మహిళా సమాజం గౌరవంగా బ్రతకడం కోసం మాతా సావిత్రిబాయి పూలే చేసిన త్యాగపూరిత పోరాట స్ఫూర్తితో మహిళా న్యాయవాదులతో పాటు మహిళా సమాజం అన్నిటిలో సగభాగం వాటా సాధించాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్రల అధ్యక్షతన సావిత్రిబాయి పూలే హాల్ లో మంగళవారం జరిగిన సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఆధిపత్య వర్గాల అఘాయిత్యాలు కొనసాగుతున్న 200 ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి కృషి చేసిన పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని అంబేద్కర్ రాజ్యాంగంలో మహిళా అభివృద్ధికి ఎన్నో హక్కులను కల్పించాడని ఆ హక్కుల ద్వారా మరింత చైతన్యమై ఐక్యతతో న్యాయ వ్యవస్థలో మహిళలు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ మహిళా సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొదలుకొని ఎందరో త్యాగపలంగా మహిళలకు విద్యతో పాటు ఎన్నో హక్కులు కల్పించబడ్డాయని, అయినా కూడా ప్రజాస్వామ్యంలో కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదని, ఆయా పదవుల్లో మహిళలకు దక్కాల్సిన వాటా దక్కకపోవడం బాధాకరమని అన్నారు. బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ లలో వాటా సాధించినట్లే ప్రభుత్వం నియమించే జి.పి, ఎజిపి, పి.పి తదితర టెన్యూర్ పదవుల్లో మహిళా వాటా కోసం ఐక్యంగా పోరాడి సాధించుకున్నపుడే సావిత్రిబాయికి నిజమైన నివాళి అర్పించనట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు ఐక్యంగా పోరాడి న్యాయవాద రక్షణ చట్టం, అడ్వకేట్ అకాడమీ సాధించుకోవాలని, న్యాయవాద వృత్తిలో నమోదు చేసుకున్న మహిళ న్యాయవాదులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టైఫండ్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు మైదం జయపాల్, నలిగంటి శివప్రసాద్, కె నిర్మలా జ్యోతి, మహేందర్, తోట అరుణ, కొక్కొండ రమేష్, ఐ ఎల్ పి ఎ నాయకులు సాయిని నరేందర్, విలాసాగరం సురేందర్ గౌడ్, జన్ను పద్మ, న్యాయవాదులు గోపిక రాణి, పద్మలత గౌడ్, జలజ, సిరిమల్ల అరుణ, లలిత కుమారి, రత్న మంజుల, శ్రీలత, గంధం శివ, ఐత ప్రసాద్, నాగేంద్రచారి, నరసింగరావు, పద్మ యాదవ్, సరిత, సుకన్య, దీప, వీణ, జయశ్రీ, శృతి, ప్రవీణ, అనిత, సౌందర్య, అంజలి, కవిత తదితరులు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: డిఎస్పీ రమేష్ కుమార్

నడికూడ, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముస్త్యాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ సేఫ్టీ మరియు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్కోటిక్ డీఎస్పీ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను మరియు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం మరియు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1908 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. చిన్నారుల భద్రత, మంచి అలవాట్లు మరియు ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి కూడా అవగాహన కల్పించారు. బైక్ నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడటం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థులు డీఎస్పీ గారికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ గీసిన "మొబైల్ మత్తు వీడండి" అనే అవగాహన చిత్రం అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ బోట్ల శ్యామల, వార్డు సభ్యులు, స్థానిక ఎస్సై పవన్ కుమార్,పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ అంగన్వాడీ టీచర్ ,ఆశా వర్కర్స్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావని, సత్యపాల్, గ్రామ యువత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హిందీ అనువాదంపై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించిన కాకతీయ డిగ్రీ కళాశాల..

హనుమకొండ: మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): హనుమకొండ కాకతీయ డిగ్రీ కళాశాల అటానమస్ హిందీ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు హిందీ అనువాద్ మే రోజ్ గార్కే అవసర్ అనే అంశంపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. దానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ అధ్యక్షులుగా అధ్యక్షులుగా హిందీ విభాగ అధిపతి డాక్టర్ పి సుమతి అసోసియేట్ ప్రొఫెసర్ కన్వీనర్ గా వ్యవహరించినారు. వైస్ ప్రిన్సిపల్ కే రజనీలతా మేడం ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఏ శ్రీనాథ్ పాల్గొన్నారు. ముఖ్య వక్తలుగా రిటైర్డ్ లెక్చరర్ శ్రవణ్ కుమార్ మరియు పింగిలి కళాశాల హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి వి మమతా గారు పాల్గొన్నారు. నేటి కాలంలో వివిధ ప్రచార మాధ్యమాలలో హిందీ అనువాదంలో ఉన్న అపార అవకాశాలను గూర్చి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ వివరించారు. హిందీ భాష అనువాదకులుగా ఎదగడానికి అవసరమైన కోర్సులను గూర్చి శ్రవణ్ కుమార్ గారు వివరించారు హిందీ ఇతర భాషల మధ్య అనువాదాన్ని ఉపాధిగా ఎలా మార్చుకోవాలో రజిని లత గారు వివరించారు చివరిగా మమత గారు హిందీ అనువాదం వల్ల దేశంలోనే కాదు విదేశాలలో కూడా మంచి ఉపాధిని పొందొచ్చు అని చెప్పారు ఈ కార్యక్రమం యొక్క అవసరాన్ని వివరిస్తూ దీన్ని 15 రోజుల సర్టిఫికెట్ కోర్సుగా నిర్వహిస్తున్నామని కన్వీనర్ డాక్టర్ టి సుమతి వివరించారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొని విజయవంతం చేసిన అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు చెప్పడంతో కార్యక్రమం ముగిసింది.

జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ములుగు ,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): ములుగు మండలం అబ్బాపూర్ గ్రామ పరిధి లోని శ్రీరాముల పల్లి లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జవాన్ గొనే రమేష్ కుటుంబాన్ని ఎక్స్ సెంట్రల్ ఆర్మూడ్ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘం అధ్యక్షుడు సురేంద్రనాథ్ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 35,000 కుటుంబానికి అందజేసి భరోసా కల్పించారు రమేష్ మృతి తీరని లోటు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎలిగేటి శ్రీనివాస్, సెక్రటరీ బి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

నడికూడలో నాగుర్ల జన్మదిన వేడుకలు

నడికూడ, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ సీడ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. **నాగుర్ల యువసేన ఆధ్వర్యంలో -** మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహం నాగుర్ల వెంకన్న జన్మదిన వేడుకలు నాగుర్ల యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకన్న అభిమానులు కలిసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు లోకేటి నగేష్, రైతు నాయకులు వరికెల కిషన్ రావు,వరికోల్ ఉపసర్పంచ్ మూరాల భుజంగరావు,చౌళ్ల రామారావు, టిఆర్ఎస్ నాయకులు ఊర సతీష్ రావు మనోహర్ రావు రాంచందర్ దురిశెట్టి రేవంత్ ,కానాల మోహన్ రావు, వంకె రాజు, సురావు బాపూరావు, కుడ్ల కిషన్ రావు దిలీప్ జి కుసుంబ వీరన్న మోకిడి రాజు కుమార్, టిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు నారగాని రాకేష్ కార్మిక సంఘశీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **నడికూడ ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో -** నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నడికూడ మండల మణికంఠ ఫర్టిలైజర్ షాప్ వద్ద నడికూడ మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిల్లల తిరుపతి గౌడ్, ప్రభాకర్ రావు, రవీందర్రావు, రవీందర్, అనంతుల నాగరాజు, మోహన్ రావు, ప్రియరంజన్, నాగుర్ల కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

26వ డివిజన్‌లో మెడికల్ క్యాంప్ ప్రారంభించిన కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్..



కరీంనగర్ టౌన్ మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 26వ డివిజన్‌లోని స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ (UPHC)లో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. UPHC మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో డాక్టర్ భరత్ (ఆర్థో), డాక్టర్ రవి (జనరల్), డాక్టర్ మౌనిక (ఆప్తమాలజీ), డాక్టర్ మాధురి (పీడియాట్రిస్ట్), డాక్టర్ శ్రీలేఖ (గైనకాలజిస్ట్), డాక్టర్ శరత్ (డెంటల్) తదితర వైద్యులు పాల్గొని పేద ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. 26వ డివిజన్ అభివృద్ధి కోసం మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ తరహా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని, వాటిని ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్, శ్రీధర్, ఏఎన్ఎంలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఐకేపీ సెంటర్‌కు కేటాయించాలి

● ఎమ్మార్వోకు రైతుల వినతి పత్రం

గంగాధర మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని చెర్లపల్లి (ఆర్) గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య ఆధ్వర్యంలో రైతులు ఎమ్మార్వో అంబటి రజితకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి సంబంధించిన నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ధాన్యం కొనుగోలు సెంటర్ కోసం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం ఆరబోసుకునేందుకు తాము స్థలాన్ని అద్దెకు తీసుకోవాల్సి వస్తుందని అద్దె స్థలంలోనే కొనుగోలు సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతిసారి ఉన్న కొద్దిపాటి అద్దె స్థలంలో తాము ధాన్యం ఆరబెట్టేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తమ సమస్యను ఎమ్మార్వోకు వివరించారు. దీనిపై ఎమ్మార్వో రజిత సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మధు గార్డెన్ సమీపంలో నీటి పైప్‌లైన్ దెబ్బతింది... అధికారులు వెంటనే మరమ్మతులు ప్రారంభం

కరీంనగర్ టౌన్ మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లాలోనీ మధు గార్డెన్ సమీపంలో నీటి పైప్‌లైన్ దెబ్బతినడంతో ఆ ప్రాంతంలో భారీగా నీరు పారింది. పైప్‌లైన్ దెబ్బతినడంతో రోడ్డు పై నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే వాహనాల రాకపోకలు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ సమస్యపై 37 డివిజన్ కార్పొరేటర్ కే.ఎ.పి.పి. చంద్ర టింకు ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన =&దీ (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పైప్‌లైన్ మరమ్మతు పనులు ప్రారంభించారు. ప్రస్తుతం మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. అధికారులు సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

కరీంనగర్‌లో మార్చి 15న మెగా ఎడ్యుకేషన్ ఫేర్..

కరీంనగర్ టౌన్ మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ పట్టణంలో తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం రోజున మెగా ఎడ్యుకేషన్ ఫేర్ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం కరీంనగర్‌లోని TNGO ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా సమితి చైర్మన్ తారక్ గౌడ్ మరియు వారి బృందం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గారిని మర్యాదపూర్వకంగా కలిసి మెగా ఎడ్యుకేషన్ ఫేర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యపై సరైన అవగాహన కల్పించేందుకు ఇలాంటి ఎడ్యుకేషన్ ఫేర్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ తర్వాత అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, కెరీర్ అవకాశాలపై ఒకే వేదికపై సమగ్ర సమాచారం అందించేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని పేర్కొన్నారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఎడ్యుకేషన్ ఫేర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ విద్యా సమితి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్, కరీంనగర్ టౌన్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, గణేష్, రాజేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

యూరియా లోడింగ్‌లో జాప్యం లారీ యజమానుల ఆవేదన



కరీంనగర్ టౌన్ మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): మంగళవారం ఉదయం 9 గంటలకు లారీ అసోసియేషన్‌కు చెందిన లారీలు రైల్వే స్టేషన్‌కు యూరియా లోడింగ్ కోసం వచ్చినప్పటికీ, ఇప్పటివరకు మార్క్‌ఫెడ్ నుండి డి.ఓలు (డెలివరీ ఆర్డర్లు) రాకపోవడంతో పని నిలిచిపోయిందని లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక్క లోడును పూర్తిచేయడానికి సుమారు 24 గంటల సమయం పడుతుందని తెలిపారు. డి.ఓలు ఆలస్యంగా రావడం వల్ల లారీలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, దీనివల్ల సమయం మరియు ఖర్చు రెండూ పెరుగుతున్నాయని చెప్పారు. యూరియా సరఫరా ఆలస్యం వల్ల రైతులే కాకుండా లారీ యజమానులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. వెంటనే మార్క్‌ఫెడ్ అధికారులు స్పందించి డి.ఓలు జారీ చేసి లోడింగ్ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు కోరారు.

ఎన్నికల్లో గోసేవకులకు ప్రాతినిధ్యం కల్పించాలి

● తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్

హైదరాబాద్, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : గోసంరక్షణ, గోసేవలో నిమగ్నమైన కార్యకర్తలకు చట్టసభల ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ మాజీ సభ్యుడు మహేశ్ అగర్వాల్ కోరారు. ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేలాది మంది గోసేవకులు నిస్వార్థ భావంతో గోసంరక్షణ, గోశాలల నిర్వహణతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. అంకితభావంతో పనిచేస్తున్న ఇలాంటి కార్యకర్తలకు రాజకీయాల్లోనూ తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. అప్పుడే వారు విధానపరమైన స్థాయిలో గోసంరక్షణకు సంబంధించిన సమస్యలను మరింత సమర్థవంతంగా లేవనెత్తగలరని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో గోసేవకులకు కూడా పార్టీ టిక్కెట్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని, తద్వారా సమాజ సేవలో ఉన్నవారు ప్రజాప్రతినిధులుగా మారేందుకు అవకాశం లభిస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. గోసంరక్షణ అనేది కేవలం మత విశ్వాసాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, భారతదేశ వ్యవసాయం, పర్యావరణం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలతో దానికి లోతైన సంబంధం ఉందని అగర్వాల్ స్పష్టం చేశారు. ఈ భేటీలో తెలంగాణలో గోశాలల ద్వారా జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి నితిన్ నబీన్‌కు ఆయన వివరించారు. గోసేవకు అంకితమైన కార్యకర్తలకు భవిష్యత్తులో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంపై పార్టీ సానుకూలంగా స్పందిస్తుందని మహేశ్ అగర్వాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, సంస్థాగత విషయాలతో పాటు గోసంరక్షణను బలోపేతం చేయడం, గోశాలల అభివృద్ధి తదితర కీలక అంశాలపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయి.

ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపల్ మేకల రమేష్

చిట్యాల మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా ఐదవ రోజు కార్యక్రమంలో పాఠశాల /కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి రక్షించగలిగే బాధ్యత మన అందరి పైన ఉండాలని అన్నారు మొక్కలు పెంచడం వలన వాతావరణం అనేక రకాల లై నటువంటి కాలుష్య న్ని నివారించవచ్చు అని వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని గాలి కలుషితం కాకుండా ఆక్సిజన్ ప్రసాదిస్తాయని తద్వారా సకల జీవుల మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని రాబోయే కాలంలో వృక్ష సంపద అనేది లేకుండా పోతే మానవ మనవడా అసాధ్యమని అన్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో గాని పంట పొలాలలో గాని మొక్కలు నాటి బాధ్యతయుతంగా వాటిని సంరక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సమీరా దివ్య. రాజు. శివ. సాగర్ పుట్టరాజు. ఆరెపల్లి రామస్వామి. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

కొనసాగుతున్న - పల్లె ప్రగతి పనులు

సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 99 రోజుల ప్రణాళిక

షాద్ నగర్, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): ఫరూక్ నగర్ మండలం గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా పాలన 99 రోజుల పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా నాగర్ల గడ్డ తండా లోని అంగన్వాడీ కేంద్రాన్నీ పరిశీలించి అంగన్వాడీ సమస్యల గురించి తెలుసుకొని నర్సరీ పనులను గురించి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉప సర్పంచ్ రాజు పంచాయతీ కార్యదర్శి మల్లేష్ వార్డు సభ్యులు రాజు సరిత కిషన్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ మహిళలు, యువకులు మరియు తది తరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా పోచంపల్లి సతీష్ బాధ్యతల స్వీకరణ

చిట్యాల మార్చి 10(పీసిడబ్ల్యూ న్యూస్): చిట్యాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా పోచంపల్లి సతీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో భూపాలపల్లి టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన వీరు, బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై శ్రావణ్ కుమార్ స్థానంలో. ఎస్సై సతీష్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రావణ్ కుమార్ భూపాలపల్లి టౌన్ కి బదిలీ అయినారు ఈ సందర్భంగా నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్ మాట్లాడుతూ... మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన పోలీస్ సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

సావిత్రిబాయి ఫూలే వర్ధంతి సందర్భంగా నివాళులు

ఏటూరునాగారం, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): భారతదేశంలో మహిళల విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి ఫూలే వర్ధంతి సందర్భంగా ఏటూరునాగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ మహిళల విద్యాభివృద్ధికి, సమాజంలో సమానత్వానికి ఆమె చేసిన కృషి అపారమని పేర్కొన్నారు.విద్యార్థినులు సావిత్రిబాయి ఫూలే జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ చదువులో రాణించాలని ఉపాధ్యాయులు సూచించారు. సమాజంలో అమ్మాయిలకు విద్య ఎంత ముఖ్యమో ఆమె జీవితం గొప్ప సందేశం ఇస్తుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న రాజేంద్రనగర్‌లో హిందూ సమ్మేళనం

హైదరాబాద్, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అధ్యక్షులుగా పెండ్యాల రామకృష్ణను ఎన్నుకోగా కార్యానిర్వహక అధ్యక్షుడిగా బాలరాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి డా. అమరేందర్,కోశాధికారిగా చిన్మయ ను నియమించారు. కమిటీ ఏర్పాటు పై మాజీ సర్పంచ్ పెండ్యాల పాండు హర్షం వ్యక్తం చేశారు. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచార కమిటీ కార్యదర్శివేముల రామకృష్ణ కోరారు.

పరిశుభ్రత ప్రగతికి నిలయం: గంగన్నగూడ సర్పంచ్ విక్రమ్ రెడ్డి

షాద్ నగర్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): ప్రగతి ప్రణాళికలో భాగంగా గంగన్నగూడ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గంగన్నగూడ గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల పారిశుధ్యం ద్వారానే ప్రగతి సాధన జరుగుతుందని అన్నారు. పట్టణాలకు పల్లెలు పట్టుకొమ్మలు అలాంటి పట్టుకొమ్మలైన గ్రామాలు ప్రగతిశీలకంగా ముందుకు వెళ్లాలని పారిశుధ్య ప్రగతి సాధన ప్రాథమికమని అన్నారు.

గంగమ్మ జాతరలో 'పాసుల' భాగోతం

● మున్సిపల్ కమిషనర్‌పై తీవ్ర ఆరోపణలు!

ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి): పుంగనూరు: చిత్తూరు జిల్లాలోనే అత్యంత వైభవంగా జరిగే పుంగనూరు సుగుటూరు గంగమ్మ జాతరలో విఐపి పాసుల వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పాసులను సొమ్ము చేసుకున్నారంటూ వస్తున్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. **1400 పాసులు ఏమయ్యాయి? మాజీ కౌన్సిలర్ ప్రశ్న** ఈ వ్యవహారంపై టీడీపీ మాజీ కౌన్సిలర్ లక్ష్మణరాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కమిషనర్ తీరుపై ఆయన పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు: **అమ్మకానికి పాసులు :** విఐపి పాసులను కమిషనర్ మధుసూదన్ రెడ్డి బహిరంగంగా అమ్ముకున్నారని లక్ష్మణరాజు ఆరోపించారు.లెక్క తేలని 1400 పాసులు: కమిషనర్ సొంతంగా 1400 విఐపి పాసులను ప్రింట్ చేయించారని, కానీ వాటిని ఎవరికి పంపిణీ చేశారో, ఎవరికి ఇచ్చారో కనీసం సమాచారం లేదని ఆయన మండిపడ్డారు. **వ్యాపారంగా జాతర :** భక్తితో నిర్వహించాల్సిన జాతరను మున్సిపల్ అధికారులు వ్యాపారమయంగా మార్చేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజా ప్రతినిధుల ఆగ్రహంసాధారణ భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో ఇబ్బందులు పడుతుంటే, అధికారులు మాత్రం అనధికారికంగా పాసులు ముద్రించి వాటిని పక్కదారి పట్టించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఈ 1400 పాసుల వెనుక ఉన్న అసలు గుట్టు ఏమిటి? ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లింది? అన్న ప్రశ్నలు ఇప్పుడు పుంగనూరులో హాట్ టాపిక్‌గా మారాయి."గంగమ్మ సాక్షిగా అక్రమాలకు పాల్పడితే ఊరుకోం. 1400 పాసుల పంపిణీపై కమిషనర్ వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి."లక్ష్మణరాజు, మాజీ కౌన్సిలర్ డిమాండ్**విచారణ జరిపితేనే నిజాలు బయట పడుతాయి...ప్రజా సంఘాలు** మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డిపై వస్తున్న ఈ ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపితే తప్ప ఈ 'పాసుల' మాయాజాలం వెనుక ఉన్న నిజాలు బయటపడవనీ ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ సుగుటూరు గంగమ్మ జాతర

ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 10 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి): పుంగనూరులో అంగరంగ వైభవంగా శ్రీ సుగుటూరు గంగమ్మ జాతర ప్రారంభమైంది. జమీందారీ వంశీకులచే రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జమిందారి వంశస్థులు తెలిపారు. పట్టణంలోని నగిరి ప్యాలెస్ వద్ద వెలసి ఉండు శ్రీ సుకుటూరు గంగమ్మ జాతర జిల్లాలోనే అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మొదటిరోజు జాతర సందర్భంగా తొలి పూజను జమీందారీ వంశస్థులు నిర్వహించారు. తొలి పూజకు పుంగనూరు ఎమ్మెల్యే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, పలువురు ప్రముఖులు సతి సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తుల దర్శనార్థం గంగమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపులో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

13వ వార్డులో తాగునీటి వృథా నివారణపై అవగాహన కార్యక్రమం



ములుగు జిల్లా, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని 13వ వార్డులో తాగునీటి వృథా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి మిషన్ భగీరథ (కేసీఆర్ నీళు) ద్వారా వస్తున్న తాగునీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు.ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు నీటిని ఆదా చేయాలని, అవసరమైనంత మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. ఎక్కడెక్కడ నీళ్లు వృథాగా పారుతున్నాయో స్వయంగా వెళ్లి పరిశీలించి వాటర్ ట్యాపులను సరిచేసి నీటి వృథాను అరికట్టే చర్యలు చేపట్టారు.ఇంటి పరిసరాల్లో ట్యాపులు లీక్ అవుతున్నట్లయితే వెంటనే బాగు చేసుకోవాలని, నీటిని అవసరానికి మించి వాడకూడదని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలో నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

పశువుకు వాక్సిన్ వేసిన ఉప సర్పంచ్

నడికూడ,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):జాతీయ పశు వ్యాధులకు నివారణ కార్యక్రమం లో భాగంగా మండలం లోని చర్లపల్లి గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బండి రేణుక, ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు.. అయితే పశు వైద్యాధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉండగా పశువుకు ఉప సర్పంచ్ టీకా వేయడం పలు విమర్శలకు తావిస్తుంది. అధికారుల నిర్లక్ష్యం కనపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై పశు వైద్యాధికారి వినయ్ కి వివరణ కోరగా ఉప సర్పంచ్ టీకా వేయలేదని కేవలం ఫోటో కోసం మాత్రమే ఆలా ఉన్నారని వివరణ ఇచ్చారు.

ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యలు

ములుగు జిల్లా , మార్చి 10(పీసిడబ్ల్యూ న్యూస్): ములుగు జిల్లా ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య పర్యవేక్షణలో 4వ వార్డు మెంబర్ ఏంపెల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామంలో దోమల మందు పిచికారీ (ఫాగింగ్) కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు రాకుండా ఉండేందుకు గ్రామంలోని వీధులు, కాలనీలు, డ్రైనేజీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ బట్టు మానస, గోపి, 10వ వార్డు మెంబర్ గంప సాయికిరణ్, అలాగే గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

ములుగు జిల్లా ప్రజల సమస్యలపై తీన్మార్ మల్లన్నతో చర్చ బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్....

● "ప్రజల సమస్యలే మా అజెండా..

మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్): ములుగు జిల్లాలోని పలు ప్రజా సమస్యలను తీన్మార్ మల్లన్న గారికి వివరించాం.ప్రజల హక్కులు, గ్రామాల అభివృద్ధి కోసం ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధం.ప్రజల కోసం మా పోరాటం ఎప్పటికీ ఆగదు. ములుగు జిల్లాలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీన్మార్ మల్లన్న గారికి వివరించి చర్చించడం జరిగినట్లు బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు .ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం బీసీ జేఏసీ ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీసీ జేఏసీ తరఫున పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే మరింత బలమైన ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

ఎమ్మెల్యే గాంధీకి గోపన్ పల్లి జర్నలిస్ట్ కాలనీ వాసుల వినతి

హైదరాబాద్ మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్): గోపన్ పల్లి జర్నలిస్ట్ కాలనీ ఫేజ్ త్రీలో అభివృద్ధి పనులను చేపట్టాలని జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బ్రహ్మాండభేరి గోపరాజు ఆధ్వర్యంలో కాలనీ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడో కాలనీ ఏర్పడినప్పుడు వేసిన కరెంట్ స్తంభాలు మార్చాలనీ కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రమాదకరంగా ఉన్న ఐరన్ స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను వేయాలని డీఈ యాదగిరిని ఫోన్ లో ఆదేశించారు. నిర్ణీత వాటర్ సరఫరాకు, అదనపు సరఫరా మంజూరుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థను దశలవారీగా మెరుగుపరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కాలనీ అతర్గత రహదారులు, శానిటేషన్, వీధి దీపాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ఎం. వేణుగోపాల్, ప్రభాకర్, హనుమంతరావు, పెద్దిరాజు, సైదారెడ్డి,పద్మనాభరెడ్డి ఉన్నారు.

ప్రజల మధ్యలో ఉండి సేవలందిస్తున్న 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు

ఓట్ల కోసం కాదు.. సమస్యల పరిష్కారానికే ముందుండే నాయకుడు ప్రజల ప్రశంసలు

కల్లూరు, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్న వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు మంచి నాయకుడిగా పేరు తెచ్చుకుంటున్నారు. గతంలో కొంతమంది వార్డు మెంబర్లు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడిగేవారని, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల సమస్యలు తెలుసుకోవడం గానీ, వార్డులోకి రావడం గానీ చాలా అరుదుగా జరిగేదని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే ప్రస్తుతం 16వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న ఉబ్బన రాంబాబు మాత్రం భిన్నంగా పనిచేస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. వార్డులో ఎక్కడైనా సమస్య ఉన్నట్టు సమాచారం అందిన వెంటనే అక్కడికి స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోవడం మాత్రమే కాకుండా వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ తక్షణ చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేకంగా వార్డులోని వీధులు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, వీధి దీపాల సమస్యలు వంటి అంశాలను దగ్గరుండి పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటానికి కృషి చేస్తున్నారు. అంతేకాకుండా ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుస్తూ వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని వాటిని తీర్చేందుకు ముందుండి పనిచేస్తున్నారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నాయకులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకులు ఎక్కువగా కనిపిస్తారని, కానీ ప్రజల సమస్యల కోసం వెంటనే స్పందించే నాయకుడు చాలా అరుదని వారు అంటున్నారు. ప్రజల మధ్యలో ఉండి సేవ చేయడమే నిజమైన నాయకత్వమని భావించే ఉబ్బన రాంబాబు తన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ వార్డులో ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎలాంటి ఆలస్యం లేకుండా ముందుండి పనిచేయడం వల్ల ఆయనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది. 16వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు సేవా తపనకు స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందిస్తున్న ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ప్రజలతో నిత్యం మమేకమై పనిచేస్తున్న ఉబ్బన రాంబాబు వంటి నాయకత్వం తమ వార్డుకు దక్కడం తమ అదృష్టమని 16వ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రజా సేవా దృక్పథంతో ముందుకు సాగితే వార్డు అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మేజర్ గ్రామపంచాయతీ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

నెక్కొండ మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ లను మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత,పరిశుభ్రత,మెనూ అమలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వంటగదుల పరిశుభ్రత, భోజన పదార్థాల నాణ్యత,నిల్వ విధానం వంటి అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని స్పష్టం చేశారు. నాణ్యమైన భోజనం పెడుతున్నారా, నాణ్యతతో వండుతున్నారా వంటి విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావాలని,ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు రామారపు శిరీష రాము,మోటశీ మౌనిక కృష్ణంరాజు,ముద్దరబోయిన శ్రీకాంత్, మహ్మద్ అమీర్,చల్ల విష్ణు రెడ్డి,చొప్పరి జ్యోతి, భూక్యా రవి, కందీక ఉమా,కక్కెర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

చిన్న బిస్కెట్... చిరస్మరణీయమైన బంధం!

● ఏళ్ల తర్వాత కూడా పోలీస్ అధికారిని గుర్తుపట్టిన విశ్వాసమైన శునకం

● కరోనా కాలంలో వేసిన నాలుగు బిస్కెట్లు.. మూగజీవి గుండెల్లో చిరస్థాయిగా ● ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన పోలీస్ అధికారి వెంకన్నకు అపూర్వ అనుభవం



ఇనుగుర్తి మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : మనుషుల్లో రోజురోజుకూ మానవత్వం తగ్గిపోతున్న ఈ కాలంలో, మూగజీవాల విశ్వాసం మాత్రం మనసులను కదిలించే సంఘటనగా నిలుస్తోంది. చేసిన చిన్న సహాయాన్ని కూడా జీవితాంతం గుర్తుంచుకునే గుణం జంతువులకే ఉంటుందని మరోసారి నిరూపించిన సంఘటన నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చోటుచేసుకుంది. ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన పోలీస్ అధికారి వెంకన్న గతంలో నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో, స్టేషన్ సమీపంలో తల్లి లేని ఒక అనాథ కుక్క పిల్లను గమనించారు. ఆకలితో అలమటిస్తున్న ఆ మూగజీవిని చూసి చలించిన ఆయన, తన వద్ద ఉన్న నాలుగు బిస్కెట్ ముక్కలను వేసి దాని ఆకలి తీర్చారు. ఆ చిన్న సహాయం ఆ కుక్క గుండెల్లో ఒక ప్రత్యేకమైన బంధాన్ని సృష్టించింది. కాలక్రమేణా వెంకన్నకు బదిలీ కావడంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఆ కుక్క మాత్రం తనకు అన్నం పెట్టిన 'అన్నదాత'ను మరచిపోలేదు. తాజాగా వ్యక్తిగత పనిమీద కోర్టు డ్యూటీకి వెళ్లి తిరిగి వస్తూ, తన తోటలో నాటుకోళ్ల రక్షణ కోసం ఒక కుక్కను తీసుకెళ్లాలని భావించిన వెంకన్న, దాని కోసం బెల్టు కూడా కొనుగోలు చేసి వెతుకుతుండగా ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది. నెల్లికుదురు పోలీస్ స్టేషన్ సమీపానికి చేరుకోగానే, ఎక్కడో ఉన్న ఆ కుక్క ఒక్కసారిగా ఆయన ముందుకు వచ్చి తోక ఊపుతూ దగ్గరికి చేరింది. ఎన్నేళ్లు గడిచినా తనకు బిస్కెట్ పెట్టిన వ్యక్తిని గుర్తుపట్టి, ఆనందంగా ఆయన వెంటే తిరిగింది. వెంకన్న 'కార్ ఎక్కు' అని చెప్పగానే ఏమాత్రం ఆలోచించకుండా గంతులేస్తూ కారు ఎక్కింది. ఆ కుక్క చూపించిన విశ్వాసాన్ని చూసి వెంకన్న భావోద్వేగానికి లోనయ్యారు. అవసరం తీరాక మనుషులను మరిచిపోయే ఈ సమాజంలో, చిన్న సహాయాన్ని కూడా జీవితాంతం గుర్తుంచుకునే మూగజీవాల విశ్వాసం అందరినీ ఆలోచింపజేస్తోంది. తోటి మనుషులను గౌరవించాలని, జంతువులను ప్రేమించాలని వెంకన్న ఈ ఘటన ద్వారా సందేశం ఇచ్చారు.

జననేత నాగూర్లకు ఘనంగా జన్మదిన వేడుకలు

పరకాల,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : తెలంగాణ స్టేట్ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్ల జన్మదినాన్ని పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పరకాల మండల ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పరకాల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ రావు నిర్వహిస్తున్న నవత బ్రదర్స్ షాప్ ఆవరణలో నాగూర్ల యువసేన, ఆరే సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. తరువాత పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పరకాల ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు నాగూర్ల వెంకన్న ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నాయకు డని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు, వ్యాపారులు, నాగూర్ల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక ఫీచర్లతో 'నిసాన్ గ్రావైట్' కారు విడుదల

- 7 సీట్లతో కుటుంబానికి సరైన కారు

- తక్కువ ధరతో ఖమ్మం మార్కెట్‌లోకి నూతన 'నిసాన్ గ్రావైట్'

- పెట్రోల్, సి.ఎన్.జి, మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్లలో లభ్యం

- ఉగాది వరకు స్పెషల్ డిస్కౌంట్

- ఖమ్మం ట్రాన్స్ పోర్ట్ వెహికల్ మోటార్ ఇన్స్ పెక్టర్ జె.ఎన్ శ్రీనివాసరావు, వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్

ఖమ్మం ప్రతినిధి, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : తక్కువ ధర, ఆధునిక ఫీచర్లతో, 7 సీట్లతో కుటుంబానికి సరైన నూతన 'నిసాన్ గ్రావైట్' కారు ఖమ్మం మార్కెట్ లోకి విడుదలైందని ఈ అవకాశాన్ని కార్ల ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ట్రాన్స్ పోర్ట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్ శ్రీనివాసరావు, వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ లు అన్నారు.

ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద మంగళవారం ఖమ్మం మార్కెట్ లోకి డీలర్ వివిసి మోటార్స్ ద్వారా 'నిసాన్ గ్రావైట్ 7 సీటర్' కారు ను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్ శ్రీనివాసరావు, వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ ల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నిసాన్ కంపెనీ తక్కువ ధరకు అద్భుతమైన ఫీచర్స్ తో 'నిసాన్ గ్రావైట్ 7 సీటర్' కార్ ను లాంచ్ చేయడం జరిగింది. ఇది కార్ల ప్రియులకు మంచి అవకాశమని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే సమాజానికి మీరు ఎంతో సేవ చేసినట్లే నని అన్నారు. కారు నడిపేటపుడు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, పరిమతమైన వేగంతోనే నడపాలని అన్నారు. అదేవిధంగా వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... నూతనంగా విడుదలైన నిసాన్ గ్రావైట్ 7 సీటర్.. పెట్రోల్, సి.ఎన్.జి, మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్లలో లభ్యమవుతుంది అని అన్నారు. 1 లీటర్ ఇంజిన్ తో సుమారుగా 19 కి.మీ పైగా మైలేజ్ ఇస్తుంది అని అన్నారు. 7 సీటర్ కెపాసిటీ గల 'నిసాన్ గ్రావైట్' ఫామిలీకి ఎంతో విశాలంగా, 8 అంగుళాల టచ్ స్క్రీన్, వైర్ లెస్ ఛార్జ్, వెనుక సీట్ వారి కోసం ఏసీ వెంట్స్ తో లభ్యమవుతుందన్నారు. ముఖ్యంగా 6 ఎయిర్ బ్యాగ్స్ తో, రియర్ కెమెరా తో, 10 సంవత్సరాల వారంటీ, 2 లక్షల కిలోమీటర్ల వరకు ఆప్షన్ తో ఎక్స్ షోరూం ధర రూ. 5.65 లక్షలకే నిసాన్ గ్రావైట్ 7 సీటర్ మార్కెట్ లోకి తీసుకు రావడం నిస్సాన్ వారికే సాధ్యం అని అన్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భముగా ఉగాది వరకు సర్వీస్ లో స్పెషల్ డిస్కౌంట్ ను ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్ నరేష్ కుమార్, టీమ్ లీడర్ ఇనుకొండ రాకేష్, సంస్థ ఉద్యోగులు, నిసాన్ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

"ఎమ్మెల్యేను అంకుల్ అనొచ్చా..?" మహబూబాబాద్ మున్సిపల్ సభలో వేడి రాజకీయం

● ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్‌ను "అంకుల్" అని సంబోధించిన బీఆర్ఎస్ కౌన్సిలర్ తేజస్విని ● కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం సభలో రచ్చ, కొంతసేపు సమావేశం రసాభాస

మహబూబాబాద్ ,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్) : మహబూబాబాద్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం మంగళవారం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ తేజస్విని, మాట్లాడుతున్న సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్‌ను "అంకుల్" అంటూ సంబోధించడం సభలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ వ్యాఖ్యపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు వెంటనే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల సభలో ఎమ్మెల్యేను ఇలా వ్యక్తిగతంగా "అంకుల్" అని పిలవడం తగదని, ఏదైనా సంబంధం ఉంటే బయట మాట్లాడుకోవాలని మండిపడ్డారు. సభలో అలాంటి సంబోధనలు సరైనవి కావని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ప్రతిస్పందించిన కౌన్సిలర్ తేజస్విని, తాను ఎలాంటి తప్పు మాట్లాడలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను గౌరవంతోనే అలా సంబోధించానని ఆమె వాదించారు. ఈ సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా ఆమెకు మద్దతుగా నిలవడంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. సభ్యుల అరుపులు, వాగ్వాదాలతో కొంతసేపు సమావేశం గందరగోళంగా మారింది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా సిపిఐ పార్టీకి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేసి కూర్చోబెట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది. అయితే ఒక చిన్న "అంకుల్" సంబోధనే మున్సిపల్ సభలో రాజకీయ వేడిని రగిలించి మహబూబాబాద్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం

సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు

న్యూఢిల్లీ,మార్చి10: 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహరించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని

పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరల మోత

- గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన
- ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి10: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్గి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

హామీ మేరకు అంగన్‌వాడీలను ఆదుకోవాలి

జీతాలు పెంచి వెంటనే అమలు చేయాలి

అంగన్‌వాడీ ప్రతినిధుల డిమాండ్

విజయవాడ,మార్చి10: ఇటీవల అంగన్‌వాడీ ఉద్యోగులు మరోమారు కదం తొక్కారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు. నిజానికి వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి హామీలు గుప్పించింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించింది. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవడం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం చూశాం. దీనిపై సిఎం చంద్రబాబు ఎక్కడా కనీసం విచారం ప్రకటించలేదు. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా

ఇస్తామని నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది. నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు ఇప్పటికైనా మాట నిలబెట్టుకోవాలి. చట్టసభా వేదికగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు. 2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు దిగామరి అంగన్‌వాడీలు అన్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం, చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం తగదు. ఉమ్మడి ఎపిలో గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం మరచిపోరాదు. కార్మికులను, కష్టజీవులను అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఎగసిపడతాయన్నది గుర్తించాలని అంగన్‌వాడీ ప్రతినిధులు అన్నారు.

యువ క్రికెటర్లకు ప్రేరణ

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయానుకూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముకగా నిలిచారు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది.

ఫైట్ మాస్టర్‌తో గోపీచంద్ క్రేజీ ప్రాజెక్ట్!

టాలీవుడ్ స్టార్ హీరోల్లో రేసులో వెనకబడి ఉన్న స్టార్ గోపీచంద్. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ఈ హీరో గత కొంత కాలంగా భారీ కమర్షియల్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురు చూస్తున్నారు. హీరోగా కెరీర్ ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కమర్షియల్ స్టార్‌ల జాబితాలో చేరలేకపోతున్నారు. టీ.కృష్ణ వారసుడిగా అరంగేట్రం చేసినా మొదట్లో చూపించిన స్థాయిలో వేగం చూపించలేకపోతున్నారు. సక్సెస్‌లు కూడా అదే స్థాయిలో ఆయనతో దోబూచులాడుతున్నాయి.

తన తరువాతే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోలంతా రేసులో ఓవర్ టేక్ చేసేసి ముందుకు దూసుకుపోతున్నా గోపీచంద్‌కు మాత్రం కాలం కలిసి రావడం లేదు. దీంతో ఇప్పటి వరకు స్టార్స్ జాబితాలో చేరే కమర్షియల్ బ్లాక్ బస్టర్‌ని దక్కించుకునే పనిలో ఉన్నారు. -ఘాజీ- ఫేమ్ సంకల్ప్ రెడ్డితో ప్రస్తుతం ఓ భారీ సినిమాకు శ్రీకారం చుట్టారు. ఇది గోపీచంద్ నటిస్తున్న 33వ సినిమా. దీన్ని భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. సంకల్ప్ రెడ్డి -ఘాజీ- తరువాత మళ్లీ ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోయారు. దీంతో ఈ సారి ఎలాగైనా షూర్ షాట్ బ్లాక్ బస్టర్‌ని ఖాతాలో వేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్రయత్నాల్లో భాగంగా ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. రీతువర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. 25 రోజుల పాటు క్లైమాక్స్‌ని షూట్ చేయబోతున్నారు. దీనికి ముగ్గురు ఫైట్ మాస్టర్లు వర్క్ చేస్తున్నారు. సంకల్ప్, గోపీచంద్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ ఇంటర్వెల్ బ్యాంగ్ కూడా సరికొత్తగా ఉంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీతో పాటు గోపీచంద్ మరో భారీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఈ మూవీ ద్వారా క్రేజీ ఫైట్ మాస్టర్ వెంకట్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. గోపీచంద్‌ని దృష్టిలో పెట్టుకునే సరికొత్త నేపథ్యంలో ఆయన కథని రాసుకున్నారట. ఇటీవలే ఆయనకు వినిపించడం, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం జరిగిందని తెలిసింది. ఈ భారీ యాక్షన్ డ్రామాని -యాత్ర- మూవీని నిర్మించిన 70 ఎం.ఎం బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టిన టీమ్ ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ని జూన్ నుంచి ప్రారంభించాలని ప్లాన్ చేస్తోందట. ఇందులో గోపీచంద్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు? కీలక పాత్రల్లో ఎవరెవరు నటిస్తారు? వంటి వివరాలతో పాటు సాంకేతిక నిపుణుల వివరాల్ని టీమ్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.

'రణబాలి' సాంగ్ కి పెరుగుతూపోతున్న క్రేజ్!

'రణబాలి' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అటు విజయ్ దేవరకొండ అభిమానులు .. ఇటు రష్మిక ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. పెళ్లి తరువాత వాళ్లిద్దరి కాంబినేషన్ లో వస్తున్న మొదటి సినిమా ఇది కావడమే అందుకు కారణం. ఇటీవల విజయ్ దేవరకొండ - రష్మిక పెళ్లి సందర్భంగా, ఈ సినిమా నుంచి ఒక సాంగ్ వీడియోను విడుదల చేశారు. ఇది పెళ్లి నేపథ్యంలో చిత్రీకరించిన పాట కావడం విశేషం.

'ఏందయ్యో సామి' అంటూ ఈ పాట సాగుతుంది. అజయ్ - అతుల్ స్వరపరిచిన ఈ బాణీ, యూత్ కి చాలా ఫాస్టుగా కనెక్ట్ అయింది. రొమాంటిక్ మెలోడీగా సాగే ఈ పాటను చాలా అందంగా చిత్రీకరించారు. సాహిత్యం పరంగా కూడా ఈ పాట మంచి మార్కులు కొట్టేసింది. పెళ్లి సందర్భంలో వచ్చిన పాట కావడం వలన, ఈ పాట ఎక్కువమందికి రీచ్ అయ్యుండొచ్చని కొంతమంది అనుకున్నారు. అయితే రోజులు గడుస్తున్నా కొద్దీ ఈ పాటను ఆస్వాదించేవారి సంఖ్య పెరుగుతూ వెళ్లడం విశేషం. యూత్ ఇప్పుడు ఈ సాంగ్ ను ఎక్కువగా వింటోంది .. చూస్తోంది. ఈ మధ్య కాలంలో వచ్చిన మధురమైన మెలోడీగా ఈ పాటను గురించి చెప్పుకుంటున్నారు. ఆంగ్లేయుల కాలంలో వారి అరాచకాన్ని ఎదిరించి నిలిచిన ఒక రాయలసీమ వీరుడి కథ ఇది. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక కనిపించనుంది. సెప్టెంబర్ 11వ తేదీన ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేయనున్నారు.

ఇన్‌స్టా వేధింపులు..

పోలీసులకు ఫిర్యాదు చేసిన లావణ్య త్రిపాఠి

ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి కొణిదెల సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు, కామెంట్లు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.గత కొంతకాలంగా 'పర్పుల్ క్రెయాన్ 00' అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తన వ్యక్తిగత జీవితం, నైతిక విలువలను కించపరిచేలా పోస్టులు పెడుతున్నారని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యంత అసభ్య పదజాలంతో కామెంట్లు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె పోలీసులకు వివరించారు. ఈ వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద పోస్టులను వెంటనే తొలగించాలని ఆమె కోరారు.లావణ్య ఫిర్యాదును స్వీకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 67తో పాటు, భారత న్యాయ సంహిత (దీఛీూ)లోని సెక్షన్లు 78, 79 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సదరు ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను నిర్వహిస్తున్న నిందితులను గుర్తించేందుకు సాంకేతిక ఆధారాలతో విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

సమ్మర్ వేళ హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!

సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇంస్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి.దిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధీ కుమార్.. ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధీ కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు ఇకపోతే తాజాగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది. ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధీ ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధీ తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధీ కుమార్.

'ఉస్తాద్ భగత్ సింగ్'కు యు /ఏ సర్టిఫికెట్...

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విడుదలకు రంగం సిద్ధమైంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) ఈ సినిమాకు యు /ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ ఓ కొత్త పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది.ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 29 నిమిషాలుగా ఖరారైంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.వాస్తవానికి ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని మొదట భావించారు. అయితే, అదే తేదీకి రావాల్సిన 'టాక్సిక్' అనే మరో సినిమా వాయిదా పడటంతో, ఆ స్లాట్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' దక్కించుకుంది. దీంతో ఉగాది పండుగను పురస్కరించుకుని మార్చి 19నే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇదే రోజున రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' కూడా విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొంది.ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ పాటలు స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. సెన్సార్ పనులు కూడా పూర్తి కావడంతో, ప్రమోషన్ల వేగాన్ని పెంచి, ప్రకటించిన తేదీకి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

'ఇంకా ఏం అనుకోలేదు'..

టైటిల్ తోనే ఫుల్ బజ్!



కొన్ని సినిమాలకు టైటిల్ అనౌన్స్ చేసి వెంటనే ఆడియన్స్ లో బజ్ క్రియేట్ అవుతుంది. తాజాగా ప్రకటించిన ఇంకా ఏం అనుకోలేదు అనే సినిమా కూడా అలాంటి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మారింది. ఆ మూవీ టైటిల్ అనౌన్స్మెంట్ వీడియో విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఫన్నీ డైలాగులు, మీమ్ స్టైల్ హ్యూమర్, పాత రోజులను గుర్తు చేసే ఎలిమెంట్స్ తో రూపొందించిన వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణంగా ఒక సినిమా టైటిల్ అనౌన్స్మెంట్ అంటే పోస్టర్ విడుదల చేయడం లేదా చిన్న వీడియోతో చేస్తుంటారు మేకర్స్. అయితే ఇంకా ఏం అనుకోలేదు మేకర్స్.. ఒక ఎంటర్టైన్మెంట్ ప్యాక్డ్ వీడియో తీసుకొచ్చారు. మీమ్స్ తో నిండిన ఫన్నీ సీన్స్, కామెడీ డైలాగ్స్, పాత ఈటీవీ ప్రోగ్రామ్స్ ను గుర్తు చేసే థీమ్ వంటి అంశాలు వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా స్వయంగా తమ మీదే సెటైర్లు వేసుకుంటూ చేసిన సీన్స్ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతున్నాయి. ఆ ప్రాజెక్ట్ ను ఈటీవీ విన్ ఒరిజినల్ గా వంశీ నందిపాటి నిర్మిస్తుండగా.. ప్రేక్షకుల అభిరుచులపై ఆయనకు మంచి అవగాహన ఉందని క్లియర్ గా అర్థమవుతుంది. ఆడియన్స్ కు ఏం నచ్చుతుందో అర్థం చేసుకుని అదే తరహాలో ప్రమోషన్స్ ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు టైటిల్ అనౌన్స్మెంట్ సాధారణంగా కాకుండా వినూత్నంగా చేశారు. అంతేకాదు.. ఫస్ట్ గ్లింప్స్ తోనే మూవీపై సూపర్ బజ్ క్రియేట్ చేశారు. అయితే ఇంకా ఏం అనుకోలేదు బ్రోమాంటిక్ కామెడీ మూవీగా రూపొందుతుందని తెలుస్తోంది. ఫ్రెండ్ షిప్, ఫన్నీ మూమెంట్స్, అల్లరి సన్నివేశాలు ప్రధానంగా ఉండనున్నట్లు తెలుస్తోంది